ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 17.06.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

**1.** G 7 సదస్సు సందర్భంగా ప్రధానమంత్రి అనేక మంది ప్రపంచ నాయకులతో ద్వైపాక్షిక సమావేశాలు కూడా జరిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ని ఈరోజు కలుసుకుంటారు.

**2.** 2025-26 ఆర్థిక సంవత్సరంలో మన వార్షిక రక్షణ ఉత్పత్తి అత్యధికంగా లక్షా 78 వేల కోట్ల రూపాయలకు చేరుకుందని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ చెప్పారు.

**3.** నీట్ పరీక్షకి సంబంధించి జరిగే మోశాల పట్ల విద్యార్థులు తల్లితండ్రులు అప్రమత్తంగా ఉండాలని జాతీయ పరీక్షల సంస్థ కోరింది.

**4.** ఐసీసీ మహిళల టీ20 ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో ఈరోజు లీడ్స్‌లోని హెడింగ్లే మైదానంలో జరగబోయే గ్రూప్-ఎ రెండో మ్యాచ్ లో భారత మహిళల జట్టు నెదర్లాండ్స్‌తో తలపడనుంది.

**PM BILATERAL MEETING:**

జి-7 సదస్సు వేదికగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిన్న కెనడా, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధినేతలతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించారు. మోదీ, కెనడా ప్రధాని మార్క్ కార్నీల మధ్య జరిగిన భేటీపై విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పందిస్తూ.. భారత్-కెనడా సంబంధాలలో కనిపిస్తున్న సానుకూల ధోరణిని ఇరు దేశాల నేతలు స్వాగతించారని, లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్, లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్, మెటలర్జికల్ బొగ్గుకు సంబంధించిన వాణిజ్య ఒప్పందాలతో కూడిన ఆర్థిక సహకార పురోగతిని వారు సమీక్షించారు. బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్‌తో జరిగిన సమావేశంలో, 'విజన్ 2035' కింద భారత్-బ్రిటన్ సంబంధాల పురోగతిని ప్రధాని మోదీ సమీక్షించారు. అనంతరం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌తో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. పశ్చిమ ఆసియా ప్రాంతంలో శాంతి, భద్రతలు,

స్థిరత్వాన్ని పెంపొందించడానికి చర్చలు, దౌత్య విధానాలు, అంతర్జాతీయ చట్టాల పట్ల గౌరవం, సార్వభౌమాధికారం  ప్రాంతీయ సమగ్రత ఎంతైనా అవసరమని ప్రధాని మోదీ నొక్కి చెప్పారు. అధ్యక్షుడు విలియం రుటోతో ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్ ఫత్తా అల్-సిసితో జపాన్ ప్రధానమంత్రి సనాయ్ తకైచితో దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే-మ్యూంగ్‌తో కూడా ప్రధాని మోదీ సమావేశమయ్యారు.

NSD

**PM TRUMP MEETING**:

జి-7 శిఖరాగ్ర సదస్సు అత్యంత కీలక దశకు చేరుకోవడంతో ఫ్రాన్స్ దేశంలోని ఎవియన్ నగరం నేడు అంతర్జాతీయ దౌత్యానికి ప్రధాన కేంద్రంగా నిలిచింది. ఈ సదస్సులో భారతదేశం 'భాగస్వామ్య దేశం'గా పాల్గొంటున్న నేపథ్యంలో.. సదస్సు పక్కనే ఈ రోజు జరగబోయే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ల అత్యంత ప్రాధాన్యత కలిగిన ద్వైపాక్షిక భేటీపైనే ప్రస్తుతం ప్రపంచ దేశాల దృష్టి అంతా కేంద్రీకృతమై ఉంది. గత  ఏడాది ఫిబ్రవరిలో వాషింగ్టన్ డీసీలో కలుసుకున్న తర్వాత.. ఈ ఇద్దరు ప్రపంచ నేతల మధ్య ముఖాముఖిగా జరుగుతున్న మొదటి సమావేశం ఇదే కావడం గమనార్హం. ప్రధానమంత్రి ఈరోజు జి-7 సదస్సులో భాగంగా మరికొన్ని కీలక సమావేశాలలో కూడా పాల్గొననున్నారు.

NSD

**RAJNATH-DEFENCE PRODUCTION**:

ఆర్థిక సంవత్సరం 2025-26లో భారతదేశ వార్షిక రక్షణ రంగా ఉత్పత్తి రికార్డు స్థాయిలో ఒక లక్షా 78 వేల కోట్ల రూపాయలకు చేరుకుందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో స్పందిస్తూ.. గత ఆర్థిక సంవత్సరంలో నమోదైన ఒక లక్షా 54 వేల కోట్ల రూపాయల ఉత్పత్తితో పోలిస్తే ఇది 15.6 శాతం అద్భుతమైన వృద్ధిని కనబరిచిందని పేర్కొన్నారు. అంతేకాకుండా, రక్షణ ఉత్పత్తి విలువ 84 వేల కోట్ల రూపాయలుగా ఉన్న ఆర్థిక సంవత్సరం 2020-21 నాటి గణాంకాలతో పోలిస్తే.. ఇది ఏకంగా 110 శాతం అసాధారణమైన వృద్ధిని నమోదు చేసిందని ఆయన వివరించారు. ఆర్థిక సంవత్సరం 2013-14లో కేవలం 4 వేల 746 కోట్ల రూపాయలుగా ఉన్న స్వదేశీ రక్షణ ఉత్పత్తి.. ఇప్పుడు దాదాపు నాలుగు రెట్లు పెరిగిందని రక్షణ మంత్రి అన్నారు.

**SHIVRAJ - BHUPENDER – CROP:**

పంట వ్యర్థాల నిర్వహణ చర్యలను సమీక్షించడానికి, అలాగే పంట కొయ్యల దహనానికి దీర్ఘకాలిక పరిష్కారాలను అన్వేషించడానికి కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ సంయుక్తంగా న్యూఢిల్లీలో ఒక ఉన్నత స్థాయి అంతర్-మంత్రిత్వ శాఖ సమావేశాన్ని నిర్వహించారు. నిన్న జరిగిన ఈ సమావేశంలో శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ.. జాతీయ రాజధాని ప్రాంతం పరిధిలోని 14 జిల్లాల్లో ఉన్న 70 తహసీళ్లలో 'స్టబుల్ ప్రొటెక్షన్ ఫోర్స్' ద్వారా సాగుతున్న క్రియాశీలక పర్యవేక్షణ పాత్రను ప్రత్యేకంగా ప్రస్తావించారు. పంట కొయ్యలను తగలబెట్టడం వల్ల పర్యావరణం కలుషితమవ్వడమే కాకుండా, భూమాత ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని, ఇది మేలు చేసే కీటకాలను నాశనం చేసి నేల ఉత్పాదకతను, భూసారాన్ని తగ్గిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

NSD

**J&K-AMARNATH YATRA**:

జమ్మూ కాశ్మీర్‌లో వచ్చే నెల ప్రారంభంలో ప్రారంభం కానున్న వార్షిక అమర్‌నాథ్ యాత్రను విజయవంతంగా, సజావుగా నిర్వహించేందుకు అధికారులు కేంద్రపాలిత ప్రాంతవ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. ఇందులో భాగంగా బహుళ అంచెల భద్రతా ఏర్పాట్లు, మాక్ డ్రిల్స్ సమన్వయ విన్యాసాలను విస్తృతంగా నిర్వహిస్తున్నారు. యాత్ర సాగే రవాణా మార్గాలు, బేస్ క్యాంపులు, రైల్వే మౌలిక వసతులు, బస కేంద్రాలు ఇతర కీలక ప్రాంతాలను కలుపుతూ రక్షణ దళాలు, పోలీసులు పౌర పరిపాలన విభాగం సంయుక్తంగా ఒక సమగ్ర భద్రతా గ్రిడ్‌ను ఏర్పాటు చేశాయి. సాంప్రదాయ పహల్గామ్ మార్గంలో పోలీసులు రక్షణ చర్యలను మరింత పటిష్టం చేశారు.

NSD

**TPS:**

తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాలో ఆరుట్ల గ్రామంలో జరిగిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ ( TPS) ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ , దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే

నిర్మితమవుతుందని, పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి ఉచిత విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రకటించారు. కార్పోరేట్ సంస్థల కోసం సామాన్యులు అప్పులపాలు కాకుండా ఉండేందుకు , నర్సరీ నుంచి ఇంటర్ వరకు ఒకే ప్రాంగణంలో డిజిటల్ వసతులతో ఇంగ్లీష్ మీడియం చదువును ప్రవేశపెట్టామన్నారు. విద్యార్థులకు ఉచిత రవాణా , నాణ్యమైన అల్పాహారం , భోజనం, స్నాక్స్ అందిస్తున్నట్లు తెలిపారు. విద్యా కమిషన్ సిఫార్సులతో ఈ మార్పులు తెచ్చామని , పైలట్ ప్రాజెక్ట్ విజయవంతమైందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీగా వంద ప్రభుత్వ పబ్లిక్ పాఠశాలలను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

బైట్ ... రేవంత్ రెడ్డి

PTC, HYD

**WORLD DAY TO COMBAT DESERTIFICATION**:

ప్రపంచవ్యాప్తంగా ఈ రోజు 'ప్రపంచ ఎడారీకరణ, కరవు నివారణ దినోత్సవం' జరుపుకుంటున్నారు. ఎడారీకరణను అడ్డుకోవడానికి, కరవు ప్రభావాలను సమర్థవంతంగా ఎదుర్కొనడానికి అవసరమైన అంతర్జాతీయ సహకారంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ రోజును పాటిస్తారు. సరైన చర్యలు చేపట్టడం ద్వారా ఎడారీకరణను సమర్థవంతంగా అడ్డుకోవచ్చని, దీనికి అన్ని స్థాయిలలో ప్రజల భాగస్వామ్యం, పరస్పర సహకారం ఎంతో కీలకమని ఈరోజు మనకు గుర్తుచేస్తుంది. ఈ సంవత్సరానికి గానూ "పచ్చికభూములు: గుర్తించండి. గౌరవించండి. పునరుద్ధరించండి" అనే నినాదాన్ని నిర్దేశించారు.

NSD

**SHAH-RSS**:

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మూడవ సర్ సంఘ్‌చాలక్ బాలాసాహెబ్ దేవరస్ వర్ధంతి సందర్భంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ మేరకు అమిత్ షా ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో స్పందిస్తూ.. బాలాసాహెబ్ దేవరస్ తన జీవితాన్ని దేశ సేవకు, సామాజిక సామరస్యానికి యువతలో క్యారెక్టర్ బిల్డింగ్ అంటే చారిత్రక నైతిక విలువలను పెంపొందించడానికి అంకితం చేశారని కొనియాడారు.

NSD

**OM BIRLA-MAHARANA PRATAP**:

మహా పరాక్రమశాలి మహారాణా ప్రతాప్ జయంతి సందర్భంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ మేరకు ఆయన ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో స్పందిస్తూ.. మహారాణా ప్రతాప్ జీవితం అచంచలమైన ఆత్మగౌరవానికి, స్వేచ్ఛకు దేశభక్తికి ఒక అమరగాథ అని కొనియాడారు.

NSD

**NTA DG-NEET**:

నీట్ పునఃపరీక్షల నేపథ్యంలో.. మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (NTA) అటు తల్లిదండ్రులను, ఇటు అభ్యర్థులను హెచ్చరించింది. ఈ మేరకు ఎన్‌టీఏ ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో స్పందిస్తూ.. టెలిగ్రామ్ యాప్‌లో కొందరు మోసగాళ్లు ప్రత్యేక ఛానళ్లను నడుపుతూ, రీ-ఎగ్జామ్ ప్రశ్నపత్రాన్ని ముందే ఇస్తామనే నకిలీ హామీలతో 14 వేల నుండి 25 వేల రూపాయల వరకు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని తెలిపింది. అయితే నీట్ పునఃపరీక్షకు సంబంధించి ఎలాంటి ప్రశ్నపత్రం లీక్ కాలేదని ఎన్‌టీఏ స్పష్టం చేసింది. పరీక్షకు ముందే చాటింగ్ జరిగినట్లు చూపిస్తున్న కొన్ని నకిలీ "ప్రూఫ్" వీడియోలు కూడా సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయని, వాటిని నమ్మవద్దని పేర్కొంది. ఈ నెల 21వ తేదీన జరగనున్న 'నీట్' యూజీ 2026 పునఃపరీక్ష నేపథ్యంలో.. ప్రభుత్వం ఆన్‌లైన్ మెసేజింగ్ సోషల్ మీడియా యాప్ 'టెలిగ్రామ్'పై ఈ నెల 22వ తేదీ వరకు ఆంక్షలు విధించింది.

NSD

**FIFA WORLD CUP**:

ఫిఫా ప్రపంచ కప్ 2026 టోర్నమెంట్‌లో నిన్న రాత్రి అమెరికాలోని న్యూజెర్సీ స్టేడియంలో జరిగిన గ్రూప్-ఐ ఆరంభ మ్యాచ్‌లో ఫ్రాన్స్ జట్టు 3-1 గోల్స్ తేడాతో సెనెగల్‌పై అద్భుత విజయం సాధించింది.

NSD

**T20 WC - IND VS NED**:

ఐసీసీ మహిళల టీ20 ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో ఈరోజు లీడ్స్‌లోని హెడింగ్లే మైదానంలో జరగబోయే గ్రూప్-ఎ రెండో పోరులో భారత మహిళల జట్టు నెదర్లాండ్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం సాయంత్రం ఏడు గంటలకు ప్రారంభం కానుంది.

NSD

**PM - FRANCE - INDIAN COMMUNITY**:

Prime Minister Narendra Modi's visit to Paris has generated excitement among the Indian community in France. Members of the diaspora say the visit reflects India's growing global stature and the deepening partnership between India and France. ***For the Indian diaspora in France, Prime Minister Narendra Modi's visit to Paris is a moment of pride and celebration. Jignesh Mody, a long-time resident of France, says he has witnessed significant improvements in India's infrastructure and development over the years. He believes India's standing and respect abroad have grown considerably.His son, Shrey Mody, who was born and raised in France, says he feels closely connected to India through Mumbai, where his family has roots. He notes that every visit to India reveals visible progress and modernization.Another member of the diaspora, Sitanshu Khosla, who came to France as a student in 2019 and now works as a marketing consultant and entrepreneur, highlights the expanding opportunities for Indian students and professionals in France. He says growing educational and people-to-people exchanges are further strengthening the India-France partnership. With ties between the two nations continuing to deepen, the diaspora sees the Prime Minister's visit as an important milestone.***

**J&K-AMARNATH YATRA**: In Jammu and Kashmir, authorities have tightened security across the Union Territory ahead of the annual Amarnath Yatra, with multi-layered arrangements, mock drills and coordinated exercises being carried out to ensure the smooth conduct of the pilgrimage. Security forces, police and civil administration have activated a comprehensive security grid covering transit routes, base camps, railway infrastructure, lodgement centres and other critical installations linked to the pilgrimage, scheduled to begin early next month.

The police have strengthened security measures along the traditional Pahalgam route.

**WORLD DAY TO COMBAT DESERTIFICATION**: World Day to Combat

Desertification and Drought is being observed today globally. The day is observed to spread awareness about international cooperation to combat desertification and the effects of drought. It also remind people that desertification can be effectively tackled, solutions are possible and important is participation and cooperation at all levels. The theme for this year is "Rangelands: Recognize. Respect. Restore," which calls for greater recognition of the economic, ecological and cultural value of rangelands, respect for their traditional stewards and stronger investment in restoring degraded rangelands.

**RAJNATH-DEFENCE PRODUCTION**: Defence Minister Rajnath Singh has

highlighted that India's annual defence production has surged to an all-time high of 1.78 lakh crore rupees in the Financial Year (FY) 2025-26. In a social media post, Mr Singh said that this milestone represents an impressive 15.6 percent growth over the previous fiscal year's output of 1.54 lakh crore rupees and a staggering 110 percent increase since FY 2020-21, when the figure stood at over 84 thousand crore rupees. He added that indigenous defence production has increased nearly fourfold from 4 thousand 746 crore rupees in FY 2013-14.

**SHIVRAJ - BHUPENDER - CROP**

Union Agriculture and Farmers' Welfare Minister Shivraj Singh Chouhan and Environment, Forest and Climate Change Minister Bhupender Yadav chaired a high-level inter-ministerial meeting in New Delhi to review stubble management measures and discuss long-term solutions to crop residue burning. During the meeting, held yesterday, Mr Chouhan highlighted the role of active monitoring by the Stubble Protection Force across 70 tehsils in 14 districts of the National Capital Region. He said that stubble burning not only pollutes the environment but also affects the health of Mother Earth, destroying beneficial insects and reducing soil fertility.

**SHAH-RSS**: Union Home Minister Amit Shah has paid tributes to the third

Sarsanghchalak of the Rashtriya Swayamsevak Sangh, Balasaheb Deoras, on his death anniversary today. In a social media post, Mr Shah said that Balasaheb Deoras dedicated his life to national service, social harmony, and the character building of the youth, and considered untouchability to be the greatest curse.

**OM BIRLA-MAHARANA PRATAP**

Lok Sabha Speaker paid tributes to the valiant hero Maharana Pratap, on his birth anniversary today. In a social media post, Mr Birla said that the life of Maharana Pratap is an immortal saga of unwavering self-respect, self-esteem, freedom, and national devotion